# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

మంగళవారం | 28 ఏప్రిల్, 2026 | పేజీలు :08


## బంకులో బారులుతీరిన వాహనాలు..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద వాహనాలు పెద్ద సంఖ్యలో బారులుతీరాయి .గత నాలుగు రోజుల నుండి మండలంలో పెద్ద మొత్తంలో పెట్రోల్,డీజిల్ కోరత ఏర్పడింది.సోమవారం ఉదయం బంకులో పెట్రోల్,డీజిల్ వచ్చిందనే సమాచారం తెలువడంతో పెద్దమొత్తంలో వాహనాదారులు క్యూలైన్‌లో నిలబడ్డారు .మండలంలో మూడు బంకులు ఉండగా రెండు బంకుల్లో పెట్రోల్,డీజిల్ నిల్వలు లేకపోవడంతో ఒక్క సారిగా వాహనాదారుల మండల కేంద్రంలోని బంక్‌పై విరుచుకుపడ్డారు.ప్రస్తుతం వరి కోతల సీజన్ కావడంతో జోరుగా పొలాలు కోతలు ప్రారంభంమయ్యాయి.డీజిల్ కొరత వల్ల వరికోతలు అలస్యం అవుతాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ట్రాక్టర్లు,ఆటోలు,బైక్‌లు,కార్లు నడిపే వాహానాదారులు తమ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఇంధన కొరత మూలంగా ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయని తద్వారా రోజువారీ పనులపై తీవ్ర ప్రభావం పడుతుందని వాహనదారులు అంటున్నారు.ఇదే అదునుగా భావించిన బ్లాక్ మార్కెట్ వ్యాపారులు ఇందన కొరతను తమకు అనుకూలంగా మార్చుకుని పలు షాపుల్లో యాజామానులులీటరు150అమ్ముతు సొమ్ము చేసుకుంటున్నా రు.

## పెట్రోల్, డీజిల్ కోసం వినియోగదారుల పాట్లు



**ప్రజాపక్షం/హనుమకొండ :** జిల్లాలో పెట్రోల్, డీజిల్ కోసం మరోసారి వినియోగదారుల పాట్లు మొదలయ్యాయి. గ్రేటర్ వరంగల్ నగరంలోనిబంకుల్లో పెట్రోల్, డీజిల్ లేక బంద్ పెట్టి నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్‌డీజిల్ కొరత ఏర్పడుతుందని పుకార్లు రావడంతో సోమవారం హనుమకొండ జిల్లాలో హనుమకొండ, కాజీపేటతో పాటు జిల్లాలోని మాందారిపేట, పరకాల, గూడెప్పాడు బంకుల్లో వాహనదారులు క్యూ కట్టారు.పలు బంకుల్లో పెట్రోల్‌డీజిల్ లేదని నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెట్టారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. నిర్వాహకులు ముందస్తు సమాచారం ఇస్తే బాగుండేదని యజమానుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాగా ఇటీవల ఇరాన్ ఇజ్రాయిల్, అమెరికా యుద్ధం ప్రభావం కారణంగా గ్యాస్ కొలతతో పాటు పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది. అయితే అది రెండు, మూడు రోజులలోనే సమసిపోయింది. యుద్ధ ప్రభావంతో గ్యాస్ సరఫరా పై కొంత వరకు ప్రభావం చూపి నప్పటికీ పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడలేదు. ప్రస్తుతం నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకులలో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్నాయి. పెట్రోల్ బంకుల వద్ద క్యాన్ లతో, మోటార్ బైక్ లు, ఇతర వాహనాలు బారులు తీరి దర్శనమిస్తున్నాయి. దీంతో వినియోగదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**జిల్లాలో పెట్రోల్, డిజిల్ కొరత నివారించాలి:సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

జిల్లాలో పెట్రోల్,డీజిల్ కొరత నివారించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. పెట్రోల్ బంకులలో డీజిల్, పెట్రోల్ లేదు అని వినియోగదారులకు చెప్పి వెళ్ళగొట్టడం జరుగుచున్నదని,కొన్ని చోట్ల గంటల కొద్ది వందల సంఖ్యలో పెట్రోల్ బంకుల వద్ద క్యూలో నిలబడుతున్నారని తెలిపారు.పెట్రోల్,డీజిల్ కొరత అన్ని వర్గాల పై ప్రభావం చూపుతున్నదని, మరొక పక్క రైతాంగం వరి కోతలు మొదలవడంతో దీని ప్రభావం రైతాంగంపై అధికంగా పడుతున్నదన్నారు. వెంటనే పెట్రోల్, డీజిల్ వినియోగదారులకు అందే విధంగా చూడాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను దృష్టిలో పెట్టుకొని డీజిల్, పెట్రోలు సరఫరా చేసి ప్రజల ఇబ్బందులను పరిష్కారం చేసే దిశగా అధికారులు, ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. డీజిల్, పెట్రోల్ ను కొందరు బ్లాక్ మార్కెట్ కు తరలించి ఎక్కువ ధరలకు విక్రయించే విధంగా చేస్తున్నారని, దానిని నివారించాలని కోరారు.

## కల్తీ లేని పెట్రోలు, డీజిల్ అందించడమే జైలు శాఖ ముఖ్య ఉద్దేశం

### తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖ డిజి సౌమ్యమిశ్రా



**ప్రజాపక్షం/నర్సంపేట:**వాహనదారులకు ఎలాంటి కల్తీ లేకుండా, మీటర్ రీడింగ్‌లో తేడా లేకుండా వా హనదాలకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించడమే జైలు శాఖ ముఖ్య ఉద్దేశమని తెలంగాణ రాష్ట్ర డిజి జై లు శాఖ అధికారి సౌమ్య మిశ్రా తెలిపారు. మండల కేంద్రం శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌ను జైలు శాఖ లీజ్‌కు తీసుకొని సోమవారం ప్రా రంభించారు. ఈ సందర్భంగా జైలు శాఖ డిజి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 32 పెట్రోల్ బంక్‌లను జైలు శాఖ ఆధ్వర్యంలో ప్రారంభించి ప్రజలకు వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్ డీజిల్ ను అందిస్తున్నామన్నారు. జైలు శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న పెట్రోల్, డీజిల్ బంక్ లకు వాహనదారుల నుంచి, రైతుల నుంచి అనూహ్యస్పందన వస్తుందన్నారు. జైల్లో సత్ ప్రవర్తన కలిగిన ఖైదీలచే పెట్రోల్ డీజిల్ బంక్ ల నిర్వహణ చేయిస్తున్నట్లు తెలిపారు. జైలు శాఖ ఎస్‌పి ఆధ్వర్యంలో రాష్ట్ర జైలు శాఖ డిజికి గౌరవ వందనం చేశారు. అనంతరం తె లంగాణ రాష్ట్ర జైలు శాఖ డిజిని సంబంధిత శాఖల అధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐపిఎస్ అంకిత్, ట్రైనీ ఐపిఎస్ మనీషా నెహార, జైళ్ల శాఖ అధికారులు పోలీస్ శాఖ అధికారులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, డివిజన్ ఆత్మ చైర్మన్ యడ్ల బిక్షంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు యడ్ల జగన్మోహన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, సర్పంచ్ కూస విమలలింగమూర్తి, వార్డు సభ్యులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు రైతులు వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ కొరత ఉందా?

### పట్టించుకోని సంబంధిత అధికారులు



**ప్రజాపక్షం /భూపాలపల్లి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో పెట్రోల్,డిజల్ కొరత ఉండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.జిల్లా కేంద్రంలోని వివిధ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ డిజల్ కోసం వాహనదారులు క్యూలైన్లో ఉండి పెట్రోల్ డిజల్ కోసం ఎగబడుతున్నారు.జిల్లా కేంద్రంలోని హెచ్ పి పెట్రోల్ బంక్,అట్లాగే సిఆర్ నగర్ వద్ద ఉన్న భారత్ పెట్రోల్ బంకుల్లో పెట్రోల్ కోసం వాహనదారులు బారులు తీరారు.జిల్లాలో పెట్రోల్ డిజల్ కొరత ఉన్నదనే సమాచారం సోషల్ మీడియాలో దావనం లా వ్యాపించడంతో వాహనదారులు ఒక్క సారిగా క్యా న్లు,డబ్బాలతో వచ్చి విక్రయాలు జరపడంతో ఉన్న పె ట్రోల్ స్టాక్ అయిపోవండతో పెంట్రోల్ బంకుల వద్ద వాహన దారులు క్యూకడుతున్నారు.అదే విధంగా చి ట్యాల, మొగుళ్లపల్లి టేగుళ్లపల్లి మండలాల్లో వివిధ పెట్రోల్ బంకుల్లో నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తున్న సంఘటనలు జిల్లాలో కనబడుతున్నాయి.నిజంగానే జిల్లాలో ఇంధన కొరత ఉన్నదా?కృత్రిమ కొరత సృ ష్టించి పెట్రోల్ బంకుల యజమాన్యం సొమ్ము చేసుకుంటుందా అనే మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారిం ది. సంబంధిత అధికారులు వారితో కుమ్ముక్కై కొరత విషయంలో తేల్చలేక పోతున్నారనేది ప్రజలు గుసగుసలాడుతున్నారు.నిజంగానే కొరత లేదంటే మరి జి ల్లాలో ఎన్నడూ లేని విధంగా నోస్టాక్ బోర్డులు ఎందు కు దర్శనం ఇస్తున్నాయి.అలాగే పెట్రోల్ బంకుల్లో వా హన దారులు ఎందుకు వందలాది వాహనాలు లైన్ క డుతూ ఇబ్బంది పడుతున్నారో నిజంగా ఈ విషయాన్ని సంబంధిత అధికారులు తేల్చవలసి ఉంది.

**పవర్ పెట్రోల్ తో సొమ్ము చేకుంటున్న పెట్రోల్ బంక్‌లు:** జిల్లాలో పెట్రోల్ కొరత ఉన్నదని అదును చూసి పెట్రోల్ బంకుల యజమానులు మాములు పెట్రోల్ లేదని పవర్ పెట్రోల్ మాత్రమే ఉందని చెప్పడంతో చేసేది ఏమిలేక మాములు పెట్రోల్‌కు బదులు పవర్ పెట్రోల్ మాత్రమే ఉందని అదనంగా 10 రూపాయలకు అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో వాహనదారులపై అదనపు భారం పడుతుంది.మండలా ల్లో సైతం కొరత ఉన్నదని బయటికి క్యాన్లలో కుల్లా అమ్ముకొని నోస్టాక్ బోర్డులు పెట్టడంతో వాహన దారులు చిన్న చిన్న దుకాణాలు,డబ్బాలు , కిరాణం షాపులను ఆశ్రయిస్తున్నారు. ఇంత నడుస్తున్న సంబంధిత అధికారులు జిల్లాలో ఇంధన కొరత ఉన్నదా..లేదా అనేది తేల్చలేక పొతున్నారు. ఉంటే దాని నివారణకు చర్యలు తీసుకొని కృత్రిమ కొరత లేదా నిజంగానే కొరత ఉందనేది తేల్చాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

## ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**ప్రజాపక్షం/కమలాపూర్:**గత వారం రోజుల నుంచి రైతులు పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల వద్ద ఉంచినప్పటికి ధాన్యం కొనుగోలులో సంబంధించిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చే స్తున్నారని, మండలంలోని గూడూరు ఐకెపి సె ంటర్ వద్ద గల ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడు తూ.... పాత పద్ధతిలోనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాక్టర్‌తో ధా న్యాన్ని మిల్లర్ల వద్దకు పంపించినప్పటికి నూకలు అవుతున్నాయని, వడ్లను కొనుగోలు చేయలేమని, మళ్ళీ రి టర్న్ పంపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పద్ధతిలోనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తే రోడ్డు పైబైఠాయించారు. గూడూరు ఐకెపి ధాన్యం కొనుగో లు కేంద్రంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని మార్క్ ఫెడ్ మొక్కల కొనుగోలు కేం ద్రంలో కొనుగోలు విధానములో అవలంభిస్తున్న జి పిఎస్, ట్రాక్ షీట్ వలన ఏర్పడిన సాంకేతిక లోప ంతో జరుగుతున్న ఆలస్యానికి నిరసనగా రైతులు ధర్నా చేయగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌ టం ఝాన్సీ రాణి రవీందర్ తక్ష ణమే స్పందిం చి ధర్నా వద్దకు వెళ్ళి రైతులతో మాట్లాడి ధా న్యం కొనుగోలులో జరిగే ఆలస్యానికి కారణా న్ని రైతులకు అర్థం చేయించి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. రవితో ఫోన్‌లో ధాన్యం కొనుగోలు పై మాట్లాడారు. అనంతరం ధర్నా చేపట్టిన రైతుల తో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఎస్ సిస్టం వలన కొంత అంతరాయం ఏర్పడుతుంది తప్ప, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగనివ్వదని రైతులకు భరోసా ఇవ్వడమైనది.

## బూత్ ఇన్‌చార్జీలతోనే పార్టీ బలోపేతం

**ప్రజాపక్షం/నల్లబెల్లి :** బూత్ ఇన్‌చార్జీలతోనే కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని వరంగల్ జిల్లా నల్లబెల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరన్‌సింగ్ అన్నారు . నల్లబెల్లి మండలంలోని 29 గ్రామ పంచాయతీల పరిధిలో 38 బూతులకు ఇన్‌చార్జీలను నియమించి మాట్లాడారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ మాట్లాడుతూ నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి ఆదేశాలతో మండలంలో బూత్ ఇన్‌చార్జిల ను నియమించినట్లు చెప్పారు . గ్రామ పార్టీ అధ్యక్షులు ,బూత్ ఇన్‌చార్జీలు సంయుక్తంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు .

## గోవుల సంరక్షణ ,సేవ, భద్రత, గౌరవం ప్రతీ ఒక్కరి బాధ్యత



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయంలో గోవుల ప్రేమికులు గోవుల రక్షణ ఉద్యమ సమన్వయ కర్తలు రావుల భాస్కరరావు, ఆకుల నరేందర్‌రావు, ఇనగందుల శ్రావణ్, రావుల అనిల్ కుమార్, ఉడుత నాగరాజు గోవుల రక్షణ ఉద్యమం విజయవంతంగా సాగాలని మండల తహసీల్దారు కార్యాలయంలో ఏఆర్ఐ సంధ్యారాణి కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి గోవుల ఆధారిత వ్యవసాయం నడిచిందని భవిష్యత్ తరాలు గో ఆధారిత వ్యవసాయాన్ని కొనసాగించాలని తద్వారా ఆరోగ్య సమస్యలు లేని సమాజాన్ని నిర్మించుకోవాలని అన్నారు. ఆవు పాల పెరుగు నెయ్యి ప్రాధాన్యాన్ని గుర్తించాలని కోరారు. గోవుల సంరక్షణ ప్రతి పౌరుడు తన జీవన విధానంగా మార్చుకోవాలని సమన్వయకర్తలు కోరారు.

## తెలంగాణ గవర్నమెంట్ గెజిటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ గవర్నమెంట్ గెజిటెడ్ డాక్టర్స్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా నిర్వహించినట్లు ఎన్నికల రిటర్నింగ్, వరంగల్ డిప్యూటీ డిఎంహెచ్ ఓ డాక్టర్ కొమురయ్య సోమవారం తెలిపారు. అధ్యక్షుడిగా డాక్టర్ ఏ విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఇనుముల ప్రకాష్, కోశాధికారిగా డాక్టర్ బాలాజీ, జనరల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ ఎం. వెంకన్న, డాక్టర్ ఎం. దేవేందర్, డాక్టర్ బి శైలజ, ఉపాధ్యక్షులుగా డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ సిహెచ్ రవి కిరణ్, సంయుక్త కార్యదర్శులుగా డాక్టర్ ఏ చందు నాయక్, డాక్టర్ పి మాధవి, డాక్టర్ ఎస్ వసంతకుమారి, కార్యవర్గ సభ్యులుగా డాక్టర్ ఎస్ లక్ష్మీ నారాయణ, డాక్టర్ బాలరాజులు ఎన్నికయ్యారు.

## పరిపాలన భవనాన్ని ప్రారంభించిన జైళ్ళ శాఖ డైరెక్టర్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ కేంద్ర కారాగారానికై ప్రభుత్వం కేటాయించిన 101 ఎకరాల స్థలంలో నూతనంగా నిర్మించిన పరిపాలన భవనాన్ని ముఖ్య అతిధిగా జైళ్ల శాఖ డైరెక్టర్ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపిఎస్ సోమవారం ఘనంగా ప్రారంభించింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారాగార పరిపాలనకు అనుకూలంగా నిర్వహించేందుకు జైళ్ళ శాఖ ఏర్పాటు చేసిన పిడిఎఫ్ వనరులతో ఈ భవనం నిర్మించబడిందని తెలిపారు. అంతేకాక జైలు నిర్మాణానికి ప్రభుత్వం నుండి నిధులు సమీకరించుటకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ నూతన భవనంలో పర్యవేక్షణాధికారి, ఉప పర్యవేక్షణాధికారి, జైలర్, పరిపాలన సిబ్బంది గదులు, సమావేశ మందిరం, భోజన వసతికి సదుపాయాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఈ భవన నిర్మాణం ద్వారా ప్రస్తుత ఖైదీల నిర్వహణ, పరిపాలన పనులకు అనుకూలంగా ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అతిధులుగా వరంగల్ రేంజ్ డిఐజి ఎం సంపత్ హాజరయ్యారు. వరంగల్ పర్యవేక్షణాధికారి టి కళాసాగర్, ఉప పర్యవేక్షణాధికారి పి వెంకటేశ్వర స్వామి, ఎం జ్యోతి, జైలర్ కె పూర్ణచందర్, డిప్యూటీ జైలర్లు, కారాగార సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం

**ప్రజాపక్షం/నెక్కొండ:**మండలంలోని ముదిగొండ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వ విద్యాలయం, నెక్కొండ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ వ్యవసాయ పరిశోధనా స్థానం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ పంటలలో అధిక యూరియా వినియోగం వలన భూసారం దెబ్బతింటుందని హెచ్చరించారు. సిఫారసు మేరకే ఎరువులు వాడాలని, పచ్చి రొట్టే ఎరువులను పెంచుతూ సేంద్రియ విధానాలను అనుసరించాలని రైతులకు సూచించారు. ఈ విధానాన్ని పూర్వ రకాల రైతులు పాటించాలని ఆయన గుర్తు చేశారు. బయోటెక్నాలజీ శాస్త్రవేత్త డాక్టర్ హరి వరిలో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న రకాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ పున్నం రంగారెడ్డి మట్టి పరీక్షల ఆధారంగా ఎరువులు వినియోగించాలని సూచించగా, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి పంటల మార్కెటింగ్‌పై రైతులకు పలు సూచనలు ఇచ్చారు. మండల వ్యవసాయాధికారి ఏ నాగరాజు వివిధ ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఎఇఒనవీన్‌తో పాటు అభ్యుదయ రైతులు, పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**ప్రభుత్వం ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ది వరంగల్ జిల్లా ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శివనగర్ సాయి కన్వెన్షన్ హాల్‌లో విలేకరుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆల్ ఇండియా అసోసియేషన్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఫర్టిలైజర్స్ సీడ్స్ ఫెస్టిసైడ్స్ డీలర్లు అనేక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎరువుల కంపెనీలు ఎఫ్ఓఏ ఇవ్వకుండా డీలర్లను ఇబ్బంది పెడుతున్నారని, ప్రస్తుతం యూరియా ధర రూ.266, ఎంఆర్‌పికి అమ్మాల్సిన యూరియా రూ.300 వరకు పెరిగిందని, ప్రభుత్వానికి సప్లయి చేసిన ఎరువుల కంపెనీలు ఎఫ్ఓఏలు ఇస్తున్నాయి, ప్రయివేట్ డీలర్స్‌కు సప్లయి చేస్తే ఎఫ్ఓఏలు ఇవ్వడం లేదని, డీలర్స్‌ను ఇబ్బంది పెట్టె కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అవసరం లేని ప్రొడక్ట్‌ను డీలర్స్‌కు లింక్ చేస్తున్నారని ఎరువుల కంపెనీలు సరైన నిర్ణయం తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా బంద్‌ను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణలో వ్యవసాయ రంగం ముందు స్థాయిలో ఉండేందుకు డీలర్స్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే డీలర్ల ఇబ్బందులపై దృష్టి సారించి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వం లైసెన్సులు జారీ చేస్తున్నదని, అవగాహన లేని వారు లైసెన్సులు పొందుతున్నారని అన్నారు. రాష్ట్రం ఉన్న డీలర్స్ సమస్యలు పరిష్కరించకుంటే దేశ వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం వరంగల్ స్టేషన్ రోడ్డు నుండి చౌరస్తా, పోచమ్మ మైదాన్, ఎంజిఎం జంక్షన్ నుండి కాశిబుగ్గ నుండి వరంగల్ బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టి నిరసన తెలిపారు. ఈ ర్యాలీలో జిల్లా ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ , సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నాయకులు, పలువురు డీలర్స్, పాల్గొన్నారు.

## యుద్ధ ప్రాతిపదికన రక్షణ చర్యలు

### పనికర గుట్ట వద్ద మొక్కజొన్నకు కాంటాలు



**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ వ్యవసాయ మార్కెట్ యార్డుల్లో స్థలం కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో, నెక్కొండ మండలంలోని పనికర గుట్ట సమీపంలో ఆరబోసిన మొక్కజొన్న పంటను రక్షించేందుకు అధికార యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చర్యలు ప్రారంభించింది. మండలంలోని రైతులు పండించిన సుమారు 6వేల క్వింటాళ్ల మొక్కజొన్నను, పనికర గ్రామ సమీపంలోని గుట్ట వద్ద దాదాపు 12 ఎకరాల్లో ఆరబోసినట్లు సమాచారం. ఇటీవలి కాలంలో వాతావరణం అనిశ్చితంగా మారడంతో, వర్షాల ప్రమాదం పొంచి ఉండడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. ఈ పరిస్థితిని గమనించిన స్థానిక ఎంఎల్‌ఏ దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ సత్య శారదతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. పంటకు ఎటువంటి నష్టం జరగకుండా రక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేకంగా, గుట్ట పరిసర ప్రాంతాల్లో ఆరబోసిన మొక్కజొన్నకు కాంటాలు(రక్షణ కవర్లు) ఏర్పాటు చేయాలని, అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు ఇబ్బందులు పడకుండా మార్కెట్ యార్డుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. రైతులు కూడా అధికారుల తక్షణ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, పంటను రక్షించేందుకు తీసుకుంటున్న చర్యలను అభినందించారు. మరోవైపు మార్కెట్ యార్డుల్లో స్థలం సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రెవెన్యూ కలెక్టర్ సంధ్యారాణి, నర్సంపేట ఆర్‌డిఓ ఉమారాణి, పోలీస్ ఉన్నతాధికారులు, మార్కెట్ అధికారులు, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, తహసీల్దారు వేముల రాజకుమార్, సిఐ సన్నాయిల శ్రీనివాస్, ఎస్ఐ మహేందర్,పాల్గొన్నారు.

## 141వ సంవత్సరం మేడే గోడపత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** మేడేను జయప్రదం చేయాలని ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని వ్యవసాయ రైతు గ్రేన్ మార్కెట్ ఆవరణలో ఎల్ల నాగులు ఆధ్వర్యంలో 141వ సంవత్సరం మేడే గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ కార్మికుల కోసం అమెరికాలోని చికాగో నగరంలో 1886వ సంవత్సరంలో కార్మికుల హక్కుల కోసం ఎందరో పోలీసుల ఎదురు కాల్పుల్లో మరణించిన వారి రక్తపు మడుగులు కార్మికునిరక్తపు దారలతో ఎర్రటి జెండాలు చేతబట్టి ఆరోజు మేడేగా జెండాలు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వం వారు ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చి బడా ప్రైవేటు వ్యాపారస్తుల పెత్తం దారులకు కార్మికులను ఊడిగం చేస్తు కార్మికులను కట్టు బానిసలుగా చేసిన కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ల నాగులు, బొల్లం ప్రసాద్, మొగిలి నర్సయ్య, చికటి పాణి, యాదగిరి, యాకయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు

## బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో ప్రజావాణి(గ్రీవెన్స్) కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ చంద్రశేఖర్, ఆయా విభాగాలకు చెందిన ఉన్నతాధికారులు నగర ప్రజల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అందజేసిన దరఖాస్తులను స్వీకరించి పరిష్కార నిమిత్తం ఆయా విభాగాలకు చెందిన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా టౌన్ ప్లానింగ్ 58, ఇంజనీరింగ్ 35, రెవెన్యూ 13, హెల్త్, శానిటేషన్ 05, మొత్తం 111గా వచ్చాయి. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ శంకర్ లింగం, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు డాక్టర్ గోపాల్‌రావు, పన్నుల అధికారి రామకృష్ణ, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, హెచ్‌ఓ లక్ష్మారెడ్డి,పాల్గొన్నారు.

## జర్నలిస్టు జాక్ కన్వీనర్‌గా శ్రీధర్

**ప్రజాపక్షం/ములుగు:**జిల్లా జర్నలిస్టు జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్‌గా గుర్రపు శ్రీధర్ ఎన్నికయ్యారు. సోమవారం జిల్లా కేంద్రంలో పలు సంఘాలకు అతీతంగా పాత్రికేయులు సమావేశం నిర్వహించి కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా జినుకుల ప్రభాకర్ రావు, కో కన్వీనర్లుగా పోలోజు రామ్మూర్తి, ఎనగందుల కొమురయ్య, మాట్ల సంపత్, సలహాదారులుగా బోయినపల్లి శ్రీధర్‌రావు, జాలిగం శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కన్వీనర్ శ్రీధర్ మాట్లాడుతూ జిల్లాలో పాత్రికేయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ముందుండి కృషి చేస్తానని, ముఖ్యంగా ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ఇప్పించడమే కాకుండా అర్హులైన వారందరికీ ఇండ్ల స్థలాలతో పాటు ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసుకునే విధంగా సంబంధిత అధికారులతో చర్చించడం జరుగుతుందని అన్నారు. పాత్రికేయులు యూనియన్లకు అతీతంగా ప్రతి ఒక్కరు కమిటీలో చేరి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. రానున్న రోజుల్లో పూర్తి స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వివరించారు. కన్వీనర్‌గా ఎన్నుకున్నందుకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంల పాత్రికేయులు బేతి సతీష్, చుంచు రమేష్, సంఘ రంజిత్, చల్లగురుగుల రాజు, ఎనగందుల శంకర్, కేతిరి బిక్షపతి, గట్టు ప్రశాంత్, గజ్జి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుఖానాలు బంద్

**ప్రజాపక్షం/గార్ల ;** సబ్సిడి ఎరువుల సరపరాలో అవకతవకలు లింక్ ప్రొడక్ట్ బలవంతపు అమ్మకాలపై ,రవాణా ఖర్చులపై డీలర్ల అగ్రహం తో సోమవారం మండల కేంద్రంలో ఎరువుల,విత్తనదు కానాదారులు బంద్ పాటించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యాపారులు మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించి, మండల వ్యవసాయ అధికారి ఎఇఒ పూజిత,మేఘణకు వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రవాణా ఖర్చులను చెల్లించాలని, లింక్ ప్రోడక్ట్‌ల బలవంతపు అమ్మకాలను ఆపి,డీలర్ మార్జిన్ ను పెంచాలని డిమాండ్ చేశారు. సబ్సిడి ఎరువులు రైతులకు సరిగా అందక, కంపనీల ఒత్తిడితో నష్టపోతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పెర్టిలైజర్ పెస్టిసైడ్స్,సీడ్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగాల ఉమేష్, ప్రధాన కార్యదర్శి ధర్నా వీరన్న, కోశాధికారి గట్టు నరెందర్, సాయిలు, సురేష్, రవి,రమేష్, కృష్ణ, నాగేశ్వరరావు,నరేష్, ఈశ్వర్, రాందాస్,రమేష్,నరసింహరావు, కుమార్,హర్షవర్ధన్, ప్రసాద్, రాజేష్,తదితరులు పాల్గోన్నారు.

## రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/మహబూబాబాద్:**రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఎఎంసి చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి సూచించారు. సోమవారం కురవి మండలం కాంపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ ఇస్లావత్ సుధాకర్ ,ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి, కాంపల్లి సర్పంచ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు సకాలంలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని, వర్షాలు పడకుండానే ధాన్యం బస్తాలను మిల్లులకు రవాణా చేయబడుతుందని, రైతులు వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురావాలని వారు సూచించారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడుతాయని టిపిసిసి ఉపాధ్యక్షులు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఫ్యామిలీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చలివేంద్రంతో కార్మికులు, ప్రయాణికులు, ప్రజలకు ఉపశమనం కలుగుతుందన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ సీడ్స్ దుకాణాలు బంద్

**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ అసోసియేషన్ ఇచ్చిన పిలుపుమేరకు జిల్లా అసోసియేషన్ సూచనలకు అనుగుణంగా మండలంలోని ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్, విత్తన వ్యాపారులందరు ఏకగ్రీవంగా సంపూర్ణ బంద్ పాటించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ తమ సమస్యల పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఫెర్టిలైజర్, ఫెస్టిసైడ్స్, సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు భూపాల్‌రావు, నాయకులు వెంకన్న, మధు, సంతోష్, శివ, నజీర్, ఆంజనేయులు, హరీష్, ప్రవీణ్, వెంకన్న, కొమురయ్య, క్రాంతి, మహేష్, చంద్రమౌళి, పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చాకలి ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ లావుడియ మంజుల భాస్కర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో సొసైటీ స్టాఫ్ ఆఫీసర్ దయాకర్ సిబ్బందితో కలిసి మక్కలు, వరి కొనుగోల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మక్కలు మొత్తం కొనుగోలు బస్తాలు 56320, తరలించినబస్తాలు 42660, నిల్వలో ఉన్న బస్తాలు 13660 జిల్లా మార్కెట్ అధికారులతో పాటు రవాణా కాంట్రాక్టర్లతో నేరుగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వెంటనే అవసరమైన లారీలు, గన్నీలు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.

## మున్సిపాలిటీ కమిషనర్ తీరు మారాలి

### హనుమాన్ జండాల తొలగింపు బాధాకరం..గండ్రకోట కుమార్



**ప్రజాపక్షం/ములుగు:**ములుగు చౌరస్తాలో జాతీయ రహదారి మీద ఏర్పాటు చేసిన హనుమాన్ జండాల తొలగింపు చాలా బాధాకరమని, మున్సిపాలిటీ కమిషనర్ తీరు ఇకనైనా మారాలని, భగవంతుని జండాలను పార్టీ జెండాలతో పోల్చి తీసేయడం కమిషనర్ అవివేకమైన చర్య అని శ్రీక్షేత్రం ఆలయ కమిటీ అధ్యక్షుడు గండ్రకోట కుమార్ అన్నారు. సోమవారం ములుగులో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ములుగు మున్సిపాలిటీ ప్రధాన ద్వారం వద్ద మున్సిపాలిటీ కమిషనర్ తుగ్లక్ విధానాలకు వ్యతిరేకంగా ధర్నా చేపట్టారు. అనంతరం గండ్రకోట కుమార్ మాట్లాడుతూ హనుమాన్ జండాలు, తోరణాలు ఏ పార్టీకి సంబంధించినవి కావని, అవి ధర్మబద్ధమైనవని కమిషనర్ గుర్తు ఎరగాలని, అవి తొలగించడానికి ఏ పార్టీల జెండాలో కావనే విషయం అవగతం చేసుకోవాలని, అలాగే హిందువుల మనోభావాలతో ఆడుకోవద్దని హితవు పలికారు. మే 12వ తేదీన హనుమాన్ పెద్ద జయంతి పండగ ఉన్న కారణంగా ఇప్పటికైనా తొలగించిన హనుమాన్ జండాలను, తోరణాలను మరల మున్సిపల్ సిబ్బందితో ఏర్పాటు చేయించాలని అన్నారు. లేనియెడల ములుగు పట్టణ బంద్‌కు పిలుపునిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ సంఘాల నాయకులు, హనుమాన్ స్వాములు అనుముల సురేష్, ఇమ్మడి రమేష్, బాణాల రాజు, బైకానీ నటరాజ్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, సిరికొండ బలరాం, గాదం కుమార్, కొనుపుల కుమార్, అల్లే శోభన్, భూక్యా జవహర్, ఇమ్మడి రాకేష్ యాదవ్, గంగిశెట్టి రాజ్‌కుమార్, ఎలుకతుర్తి శ్రీహరి, సూర్యదేవర విశ్వనాథ్, మమన్ యాదవ్, లకావత్ రాజ్‌కుమార్, భాషవేన మహేందర్, దొంతి రెడ్డి రవి రెడ్డి, అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 27నుండి బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సుపై అవగాహన

### చిల్డ్రన్స్ వీక్ బాలల సంరక్షణ గోడపత్రిక ఆవిష్కరణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి** :జిల్లాలో బాలల సంరక్షణ, మహిళా శ్రేయస్సు, యువతలో యాంటీ డ్రగ్స్ కు వ్యతిరేకంగా అవగాహన పెంపు లక్ష్యంగా ఈ నెల 27 నుండి మే 02 వరకు జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ వీక్ కార్యక్రమం వాల్ పోస్టర్లు ఆవిష్కరించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, పిల్లలు, యువత సంక్షేమం కోసం పలు విభాగాలు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహ నిషేధ చట్టం, పోక్సో చట్టం, బాల కార్మిక నిషేధ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. 28 న మండల స్థాయిలో టీనేజ్ గర్భధారణ, పారిపోయే కేసులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. 29న సైబర్ భద్రతపై ఐడిఓసిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు సురక్షిత ఇంటర్నెట్ వినియోగంపై సూచనలు అందించబడతాయని అన్నారు. 30న అనాథ, సంరక్షణ అవసరమున్న పిల్లల గుర్తింపుకు మండల స్థాయిలో సర్వే నిర్వహించబడుతుందని, జువెనైల్ జస్టిస్ చట్టం కింద చర్యలు, పిల్లల రక్షణ విధానాలపై అవగాహన కల్పించబడుతుందని తెలిపారు. మే01న ఐడిఓసి కార్యాలయంలో దత్తత ఫోస్టర్ కేర్ పై అవగాహన కార్యక్రమం, హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయబడుతుందని అన్నారు. 02.న జిల్లా కేంద్రంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన ర్యాలీ, విద్యార్థులకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు.జిల్లా ప్రజలు ఈ చైల్డ్ వీక్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని బాలల సంరక్షణ, మహిళా సాధికారత, యువత అభివృద్ధికి సహకరించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏఎస్పి నరేష్ కుమార్, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ అధికారి మల్లేశ్వరి, వైద్య శాఖ అధికారి డా మధుసూదన్, విద్యాశాఖ అధికారి రాజేందర్, ఆర్డీఓ హరికృష్ణ, మహిళా సంక్షేమ శాఖ సిబ్బందిపాల్గొన్నారు.

## ఘనంగా సనాతన హిందూ ధర్మ సమ్మేళనం



**ప్రజాపక్షం/మంగపేట:**మండలంలోని మల్లూరు గ్రామంలో మండల స్థాయి సనాతన హిందూ ధర్మ సమ్మేళనం మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కమిటీ అధ్యక్షులు శ్రీధర్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య వక్త గా వరంగల్ విభాగ కార్యవహ గద్దె రమేష్ విచ్చేసి మాట్లాడుతూ, హిందూధర్మం ఔన్నత్యాన్ని గూర్చి వివరించారు. హిందూ అంటే మతం మాత్రమే కాదని, ఒక మనిషి ఉన్నత విలువలతో ఎలా ఉండాలి నేర్పించే గొప్ప జీవన విధానమని తెలిపారు. ప్రపంచీకరణ ప్రభావంతో, పాశ్చాత్య సంస్కృతి వ్యామోహంలో మన విలువలను మనం మర్చిపోవద్దని యువతకు పిలుపునిచ్చారు. సనాతన హిందూ ధర్మ పరిరక్షణ బాధ్యత యువత భుజ స్కందాలపై ఉన్నదని, యువత శ్రీ రాముని ఆదర్శంతో, శ్రీ కృష్ణుని గీతా బోధనతో మన సనాతన ధర్మ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సేవికా సమితి కార్యవర్గ మంజుల వాణి మాట్లాడుతూ ప్రతీ ఇంటిలో ఉన్న మహిళా మణి ఆడబిడ్డగా గరిటె పట్టి కుటుంబాన్ని నడపడమే కాకుండా అవసరమైతే గాండీవం పట్టి దేశ రక్షణ కోసం ఆదిపరాశక్తిగా ఎదగాలని సూచించారు. అనంతరం శ్రీ శ్రీ జగజ్జనని జగదాంబాదేవి, శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి కిషన్ మహారాజ్ మాట్లాడుతూ, మన హిందూ ధర్మంలో ఎక్కడా కులం అనే ప్రస్తావన లే కుండా హిందూ గళమే బలంగా ధర్మ సంస్థాపనకు ము ందుకు కదలాలని, మన హిందూ ధర్మంలో ఆలయాల్లో ఉన్న దేవుళ్ళు, గ్రామ నడి బొడ్డున ఉన్న గ్రామ దేవతలు అందరి ఆశీస్సులతో మనమంతా విడిగా ఉండి హిందువులమని చెప్పుకోకుండా కలివిడిగా ఈ విశ్వ మానవాళి కి ప్రియ బంధువులుగా జీవిద్దామని పిలుపునిచ్చారు. అ నంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన హనుమాన్ మాల ధారులు హనుమాన్ చాలీసా పారాయణంతో మల్లూరు గ్రామ పరిసరాలను హోరెత్తించగా సభా ప్రాంగణంలో సభికుల జై శ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాలనుండి విచ్చేసిన చిన్నారులు భక్తి గీతాలకు చేసిన నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. చివరగా కమిటీ ఆధ్వర్యంలో విచ్చేసిన అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ పూజారి శ్రీనివాస్ కార్య నిర్వాహకులు వెంకట్ ఉపాధ్యక్షులు హరీష్ నారాయణ లింగంపెల్లి శ్రీనివాసరావు వీరెన్ కుమార్ చల్ల రాంకి కర్రీ శ్రీను యర్రంకని ఆనందం మంచర్ల మనేష్ పాల్గొన్నారు.

## మీసేవ కేంద్రాన్ని తరలించడంతో ఇబ్బందులు పడుతున్న కొంపెల్లి ప్రజలు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మండలంలోని కొంపెల్లి గ్రామానికి చెందిన మీ సేవ కేంద్రాన్ని కొంతమంది దురుద్దేశంతో నిబంధనలకు విరుద్ధంగా మంజునగర్ సెంటర్‌కు తరలించడం జరిగిందని, దాంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ పార్టీ ఆరోపించింది. ఈ విషయంపై సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొంపెల్లి గ్రామ ప్రజలకు మీ సేవ కేంద్రం లేకపోవ డంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కులం, నివాసం, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కోసం ప్రజలు సుమారు ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న మీ సేవ కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అందువల్ల వెంటనే కొంపెల్లి గ్రామానికి చెందిన మీ సేవ కేంద్రాన్ని తిరిగి అదే గ్రామంలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు గ్రామ ప్రజలు సంతకాలతో కూడిన అప్లికేషన్‌ను సమర్పించినట్లు ప్రవీణ్ తెలిపారు. వెంటనే కొంపెల్లి గ్రామం నుండి తరలించిన మీసేవ కేంద్రాన్ని అదే కొంపెల్లి ప్రాంతానికి ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ప్రవీణ్ హెచ్చరించారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండిదరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. అనంతరం శాఖల వారీగా పెండింగ్ ఉన్న దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వచ్చే సోమవారం నాటికి పరిష్కరించాలని ఆదేశించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చి ప్రజలు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో దరఖాస్తులు చేస్తున్నారని, పరిష్కారంలో జాప్యం వహించొద్దని తెలిపారు. ప్రతి అధికారి బాధ్యతగా దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ రోజు జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి 73 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీఓ హరికృష్ణతో పాటు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల కొరత లేకుండా చూడాలి



**ప్రజాపక్షం/మరిపెడ:**మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల,లారీల కొరత లేకుండ చూసి రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం ఆయన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం బూరన్ పురం గ్రామ పరిధిలో ఏర్పటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ బృందంతో కలిసి పరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుపెన్నడు లేని విధంగా మొక్కజొన్న సాగు విపరీతంగా పెరగడం,ఉమ్మడి మరిపెడ మండలానికి ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని,కౌలు రైతుల వద్ద కొనుగోలు చేయకపోవడం,ఎకరాకు కేవలం 26 క్వింటాళ్ళు మాత్రమే కొంటామని చెప్పడంతో ఎకరాకు 4046 క్వింటాళ్ళ దిగుమతి రావడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడి నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గన్ని బ్యాగుల,లారీల కొరతతో రోజుల తరబడి కల్లాల్లో మగ్గుతున్నారని,అకాల వర్షాలు వస్తే రైతులు ఇబ్బందులు పడతారని మరిపెడ అధికారులు తక్షణమే స్పందించి సమస్యను పరిష్కరించాలనీ,మూడు నూతన కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి కోరారు. సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,తురక రమేష్,యాకన్న,వీరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన డిఎల్‌పిఒ

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని నర్సరీని హనుమకొండ డిఎల్‌పిఒ గంగాభవాని,డిఆర్‌డిఒ శ్రీనివివాస్,సోమవారం సంర్శించారు ఈసంధర్భంగా వారుమాట్లాడుతూ సకాలంలో మొక్కలు ఏపుగా పెరిగేవిధంగా చూడాలని సంబందిత అధికారులకు పలుసూచనలు చేశారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఎపిఒ విజయ,సర్పంచ్‌లు అశోక్,మౌనిక,కిరణ్ ,మనోజ్,మానస,రాజు ,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## కన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/వేలేరు :** వేలేరు మండలంలోని కన్నారం గ్రామంలో సోమవారం గ్రామసర్పంచ్ జన్నె రవిందర్ ఐకెపి నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అక్కన్నపేట కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షు డు, ఆత్మకమిటీ చైర్మన్ ఐలయ్య,గ్రామసర్పంచ్ రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.కార్యక్రమంలో మైనార్టీసెల్ గ్రామశాక అధ్యక్షుడు అక్బర్‌పాషా,గ్రామశాఖఅధ్యక్షుడు చందర్,సీసీ సతీష్,గ్రామపంచాయితీ కార్యదర్శి రవిందర్,విఒఎలు చంద్రమౌళి,భాగ్యశ్రీ తదితరుల పాల్గొన్నారు.

## గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని తహసీల్దార్‌కు వినతి

**ప్రజాపక్షం / వేలేరు :** గోవును జాతీయ ప్రాణిగా గుర్తించాలని గోఆరాధన గురుస్వామి వేలేరు మండల ప్రథినిధి సుంకరి పాపిరెడ్డి అన్నారు.సోమవారం వేలేరు మండల తహశీల్దర్‌కు వినతిపత్రం సమర్పించారు ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ గోవును జాతీయ ప్రాణిగా గుర్తించి,గోహత్యలు చేయకూడదని,గోనిషేద చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో పెద్దిరెడ్డి,రవిందర్,మహెందర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ఆత్మకూరు :** ఆత్మకూరు మండలంలోని ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పెంచికల్ పేట ఆధ్వర్యంలో నీరుకుల్లా గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రం కటాక్షపూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.సోమవారం పెంచికలపేట సొసైటీ ఆఫీసియల్ పర్సన్ ఇంచార్జ్ రాధిక ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల సర్పంచులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,ఎఇఒ,సిఇఒ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

## స్వీయ జనగణన నమోదు చేసుకున్న ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి స్వీయ గణనలో పాల్గొని తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆదివారం నుంచి ప్రారంభమైన ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జనగణన వెబ్‌సైట్ ద్వారా వివరాలను నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, దేశ అభివృద్ధికి జనగణన అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలందరూ స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, వార్డ్ ఆఫీసర్ నవ్య తదితరులు పాల్గొన్నారు.

**భద్రకాళీ దేవస్థానంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు**

హనుమకొండలోని శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం–2026 కార్యక్రమాలు నిన్న రాత్రి ఘనంగా నిర్వహించబడ్డాయి. ఉభయ దాతలైన రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలు అత్యంత వైభవంగా సాగాయి.ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, నీలిమ దంపతులు హాజరయ్యారు. ఆలయ అర్చకులు, అధికారులు ఎమ్మెల్యే దంపతులకు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ప్రత్యేక పూజల్లో పాల్గొని, భక్తులతో కలిసి మహోత్సవాలను దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దేవీదేవతల ఆశీస్సులతో ప్రజలకు శాంతి, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు.

## 29న భద్రకాళి బ్రహ్మోత్సవాల్లో పెరిక కులస్తులు పాల్గొనాలి

### ప్రొఫెసర్ వడ్డే రవీందర్ పిలుపు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 29వ తేదీన జరిగే పూజా కార్యక్రమాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా పెరిక కులస్తులందరూ పాల్గొనాలని ప్రొఫెసర్ వడ్డే రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రొఫెసర్ వడ్డె రవీందర్ మాట్లాడుతూ శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణ ఉత్సవాలలో భాగంగా జరిగే పూజా కార్యక్రమంలో పెరిక కుల బంధువులు, ప్రత్యేక పూజలు చేసే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందనీ, అందులో భాగంగా ఈనెల 29వ తేదీన పెరక కుల సంఘం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు కన్వీనర్ ప్రొఫెసర్ వడ్డే రవీందర్ తెలిపారు. పూజా కార్యక్రమాల్లో పెరిక కులస్తులు అంతా పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని, అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెరిక కులం రాష్ట్ర సలహాదారుడుచింతం లక్ష్మీనారాయణ, రాష్ట్ర నాయకులు కీత విజయ్ కుమార్, హనుమకొండ, వరంగల్ జిల్లాల పెరికకుల సంఘం అధ్యక్షులు అచ్చ వినోద్ కుమార్, అల్లం రాజేష్ వర్మ, నాయకులు చింతం యాదగిరి, పోతరాజు రాజేశ్వరరావు, రామినేని రాజేష్, బాలుగొడ్డు శ్రీనివాస్, సోమిశెట్టి శ్రీనివాస్, చుంచు రమేష్ వర్మ, దొమ్మాటి శ్రీకాంత్, దొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుండి అందిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలతో పాటు ట్రైనీ ఐఏఎస్ సాయి శివానీ, జిల్లా అదనపు కలెక్టర్ ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు మున్సిపల్, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌరసరఫరాలు, ఇతర శాఖలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు 162 అర్జీలను అందజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రవి ప్రజల నుండి అర్జీలను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులను వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యపాల్ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డిఆర్డిఓ మేన శ్రీను, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ముస్త్యాలపల్లి గ్రామానికి బస్సు వచ్చే..

### సర్పంచ్,ఆర్‌టిసికి గ్రామస్తుల కృతజ్ఞతలు..




**ప్రజాపక్షం /నడికూడ:** బాధ్యతగల యువకుడిగా తన గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం చేసిన కృషి ఫలించిందని చెప్పవచ్చు.ముస్త్యాలపల్లికి ఆర్టీసీ బస్సు రాకఅని వార్త ప్రచురించడం పాఠకులకు విదితమే..హనుమకొండ జిల్లా నడికూడ మండలం ముస్త్యాలపల్లి గ్రామానికి గత కొన్ని సంవత్సరాల నుండి బస్సు సౌకర్యం లేకపోవడంతో విద్యార్థులు, మహిళలు,రైతులు ఇబ్బందులు పడుతుండటంతో గ్రామానికి చెందిన యువకుడు మేకమల్ల వెంకటేష్ పలుమార్లు ఆర్టీసీ అధికారులు,ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు.గ్రామానికి బస్సు రావాలంటే రోడ్డుపై గుంతలు పూడ్చి,రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెట్ల కొమ్మలు కొట్టాలని అధికారులు సూచించారు.అప్పటికి గ్రామాల్లో పాలకవర్గాలు లేకపోవడంతో పనిచేసేవారు లేక బస్సు సౌకర్యం ఆలస్యమైంది.పరకాల నుండి నడికూడ,ముస్త్యాలపల్లి,శనిగరం అంబాల మీదుగా హనుమకొండ జిల్లా కేంద్రానికి బస్సు సౌకర్యాన్ని అధికారులు కల్పించారు.దీంతో సర్పంచ్ వెంకటేష్ కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.సర్పంచ్ తో కలిసి గ్రామ ప్రజలు ఆర్టీసీ బస్సుకు స్వాగతం పలికారు.సర్పంచ్ వెంకటేష్,గ్రామస్తులు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరంగల్ ఎలక్ట్రికల్ ఎస్‌సి ఆనందంకు సన్మానం

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** ఇటీవల వరంగల్ ఎలక్ట్రికల్ ఎస్సీ గా బాధ్యతలు స్వీకరించిన అన్నిమల్లె ఆనందమును దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రౌతు రమేష్ కుమార్ సోమవారం ఆయన స్వగృహంలో కలిసి అభినందనలు తెలిపారు.ఆనందం గతంలో ములుగు ఎస్సీ గా సంవత్సరం పాటు విధులు నిర్వహించారు. ఆయన మేడారం జాతర విజయవంతానికి కృషి చేశారు. గత 40 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ రాష్ట్ర బాధ్యతలు నిర్వహించి అనేకమంది కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో మేటి అని, ఆయన సేవలు ముందు ముందు కార్మికులకు అందేలా తగిన కృషి చేయాలని రౌతు రమేష్ కుమార్ కోరారు.వినియోగదారుల కు సేవలందించడంలో సఫలీకృతులు కావాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానంతో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులు మరియు విధులు నిర్వహించేలా తగిన కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా ఎస్సీని కోరారు. ఈ సందర్భంగా ఆనందమును శాలువాతో,మెమెంటో తో అంబేద్కర్ గ్రంథంతో సత్కరించారు.

## కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన విద్యార్థులు

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం నిర్వహించిన కరాటే పోటీల్లో హనుమకొండ జిల్లా భీమారం కు చెందిన ఐదుగురు విద్యార్థులు పాల్గొని గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు ప్రకటనలో తెలిపారు. కరాటే మాస్టర్ టి. విశ్వనాథ్ నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కరాటే పోటీల్లో సుమారు రెండు వేల మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. కటాస్ విభాగం లో 40సార్లు కటాస్ చేయడం వలన గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించినట్లు అయన తెలిపారు. తమ షిహాన్ కరాటే అకాడమీ విద్యార్థులు శాన్విత రెడ్డి, వైశ్విక్ రెడ్డి, ఆర్యన్, అర్జున్ సాయి, రిత్విక్ తేజ లు కరాటే కటాస్ విభాగంలో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారని తెలిపారు. ఈ రికార్డు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, మాస్టర్లు అభినందించారు.

## విధుల్లో చేరిన ట్రైనీ ఐఎఎస్ సాయి శివాని

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం హన్మకొండ కలెక్టరేట్లో విధుల్లో చేరారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో పలువురు అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.శిక్షణ కాలంలో భాగంగా పరిపాలన, రెవెన్యూ, అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సేవల నిర్వహణ తదితర అంశాలపై ప్రాయోగిక అవగాహన పొందేందుకు ట్రైనీ కలెక్టర్ సాయి శివాని వివిధ శాఖల పనితీరును పరిశించనున్నారు.

## ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినికి ఎంపి రవిచంద్ర ఆశీస్సులు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** ఇంటర్మీడియట్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన అర్చనను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆశీర్వదించారు.ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకులు వీణవంక కిరణ్ కుమార్ కుమార్తె అయినా అర్చన హన్మకొండలోని రెసోనన్స్ జూనియర్ కాలేజిలో ఏంపీసీ చదివి ఇటీవల వెల్లడించిన ఫలితాలలో మొత్తం 1000 మార్కులకు గాను 965 మార్కులు సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబర్చారు.ఈ సందర్భంగా అర్చన తన తండ్రి కిరణ్ తో పాటు ఎంపీ రవిచంద్ర,ఆయన పెద్దన్న కిషన్ లను కలిశారు,వారిద్దరు ఆమెకు మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపి తర్వాత చేయబోయో ఉన్నత విద్యలో ఇంకా మెరుగైన ఫలితాలు సాదించాలి అని ఆశీర్వదించారు.

## స్వరాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన జెండా గులాబీ జండా

**ప్రజాపక్షం/ రాంచంద్రపురం** :భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని అమీన్పూర్ డివిజన్ పరిది లోని హనుమాన్ ఆలయం ఎదురుగా చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేసిన జెండావిష్కరణ కార్యక్రమం లో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జెండాని ఎగువేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సుదాకర్ రెడ్డి మాజీ వైస్ చైర్మన్, నరసింహ గౌడ్, మాజీ కౌన్సిలర్, బిజిలి రాజు బోయిని బాలమణి ,బాలరాజు నవనీత, జగదీశ్వర్ ,మంజుల ప్రమోద రెడ్డి, పాల్గొన్నారు.

## పేదవాడి సొంతింటి కళ కాంగ్రెస్‌తోనే సాధ్యం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**పేదవాడి సొంతింటి కళ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి అన్నారు.సోమవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలో ఇందిరమ్మ పథకంలో భాగంగా రేండ్ల అమనిఅనీల్ నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్‌లతో కలిసి ప్రారంభించారు.పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మెన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణ రెడ్డి,నాయకులు బైర సంతోష్,ఒంటెల సంపత్ రెడ్డి,రాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ అలయం వద్ద నీటి ఎద్దడి లేకుండా పరిష్కారం..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని కల్లెపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయం వద్ద గత కొద్ది కాలంగా నీటి ఎద్దడి సమస్య ఉందని గ్రహించి సోమవారం స్థానిక సర్పంచ్ బిగుళ్ళ మోహన్ ప్రత్యేక చొరవ తీసుకోని వేసవి కాలం దృష్య హనుమాన్ స్వాములకు నీటి ఎద్దడి లేకుండా ఉండాలని నూతనంగా పైపు లైన్ ద్వారా నీటి సమస్యను పరిష్కరించారు.

## పరామర్శించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్ నాయక్

**ప్రజాపక్షం/కొడకండ్ల:**మండలంలోని రేగులతండా గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త గుగులోతు మాల్సుర్ మృతిచెందగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ వారి ఇంటికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి అన్ని విధాల వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టి అధ్యక్షులు నర్సింహనాయక్, శివకుమార్, కొడకండ్ల అధ్యక్షులు మసురం రవీందర్, మాజీ ఎంపీటీసీ యాకయ్య, పనస శ్రీనివాస్, ఎన్నం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను సృజనాత్మకత వైపు మళ్లించండి



**ప్రజాపక్షం/పాపన్నపేట:**వేసవి సెలవుల నేపథ్యంలో పిల్లలు ఈతకు వెళ్లే విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తత పాటించాలని ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ సూచించారు. మండల కేంద్రమైన పాపన్న పేట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రజా పాలన ప్రగతి ప్రక్షాళన లో భాగంగా చైల్డ్ సేఫ్టీ కార్యక్రమం నిర్వహించి ప్రజలకు అవగహన కల్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేసవి సెలవుల్లో తల్లిదండ్రులు సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పిల్లల ఈత సరదా ప్రమాదంగా మారే అవకాశముందని హెచ్చరించారు. నీటి లోతు తెలియకపోవడం, జారి పడటం వంటి కారణాలతో చిన్నారులు ప్రమాదాలకు గురవుతున్న ఘటనలు తరచుగా వెలుగు చూస్తున్నాయని పేర్కొన్నారు. కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు నిర్లక్ష్యం చేయరాదన్నారు. పిల్లలకు ఈత నేర్పించాలనిఅనుకుంటే తప్పనిసరిగా తల్లిదండ్రులు, పెద్దల పర్యవేక్షణలోనే నేర్పించాలని సూచించారు. గ్రామాల్లోని బావులు, చెరువుల వద్ద భద్రతా నియమాలు కచ్చితంగా పాటించాలన్నారు. పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ సమిష్టిగా బాధ్యత వహించాలని కోరారు. ఈ సందర్భంగా పిల్లలకు క్యారం బోర్డు, వాలీబాల్ కిట్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, ఉప సర్పంచ్ సద్దాం, మాజీ ఉప సర్పంచ్ ఖలీం, నాయకులు సంగమేష్, శివయ్య, కిష్టయ్య, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, ప్రజలు, పోలీసులు పాల్గొన్నారు.

# గజ్వేల్ లో...చెత్త పన్నును సహించేది లేదు




**ప్రజాపక్షం / గజ్వేల్:**గజ్వేల్ మున్సిపల్ పరిధిలో చెత్త సేకరణకు డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం గజ్వేల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ అంశంపై సమావేశంలో చర్చ జరిగినప్పటికీ తాము వ్యతిరేకించినట్లు స్పష్టం చేశారు. గజ్వేల్ ఎమ్మెల్యేగా కెసిఆర్ కొనసాగుతుండగా, అనధికారికంగా చెత్త పన్ను వసూలు చేసి ఆయన పరువు తీస్తారా? అని వారు నిలదీశారు. ఇప్పటికే ఇంటి పన్ను, నీటి పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ యంత్రాంగం చెత్త పన్ను పేరిట రూ 100 వసూలు చేసేందుకు ప్రైవేట్ వ్యక్తులకు బాధ్యత అప్పగించినట్లు తెలుస్తోందని అన్నారు. అయితే చెత్త పన్నుపై తాము ఎంత మాత్రం సహించమని హెచ్చరించారు. మొండిగా ముందుకెళ్తే ప్రజలను చైతన్యం చేసి ఆందోళన చేపడతామని చెప్పారు. మున్సిపల్ పరిధిలో 90 శాతం మధ్యతరగతి ప్రజలు నివాసముంటుండగా, వారిపై ఆర్థిక భారం మోపే చర్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయిని సత్యలక్ష్మి యాదగిరి, గుంటూకు లక్ష్మీ శ్రీనివాస్, సంతోష రాములు గౌడ్, ఉపేందర్ రెడ్డి, నర్సింహ రెడ్డి, గుగ్లోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# "141వ మేడేను " జయప్రదం చేయాలని వాల్ పోస్టర్ విడుదల




**ప్రజాపక్షం/సంగారెడ్డి** :వచ్చే శుక్రవారం జరిగే 141వ మేడే సభను జయప్రదం చేయాలని వ్యవసాయ ,కార్మిక సంఘం మునిపల్లి మండల కార్యదర్శి మ్యాతర గంగమ్మ కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా మే డేకు సంబందించిన వాల్ పోస్టర్ను సోమవారం నాడు విడుదల చేశారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోది ప్రభుత్వం ఆ చట్టాన్ని రద్దు చేసింది. దానివల్ల పవర్ అంతా యజమానులకే దక్కుతుంది. ఏలాంటి నోటీసు ఇవ్వకుండానే ఆ కార్మికుని విధుల్లో నుంచి తొలగించే హక్కు, పరిశ్రమ మానులకు ఉంటుందని తెలిపారు. హెర్ అండ్ పేయిర్ అంటే ఇష్టముంటే కార్మికుని ఉంచుకోవచ్చు ,ఇష్టం లేకపోతే విధుల్లో నుంచి తొలగించవచ్చు . గతంలో ఇలాంటి విధానం గాని అదికారం గాని ఎవరికి ఉండేవి కావు. మన హక్కులు మనకు కావాలంటే మన కార్మిక చట్టాలు మాకు రావాలంటే పోరాటమే శరణ్యం , ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం 4 చట్టాలను రద్దు చేసి 29 కార్మిక చట్టాలను పునరుద్ధించాలని ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ లేబర్ విదానాన్ని రద్దు చేసి వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగాలందరి పర్మినెంట్ చేయాలని, ఇలాంటి అనేక హక్కుల కోసమే ఉద్యమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే శుక్రవారం జరిగే మే డేను అధిక సంఖ్యలో కార్మికులు కర్షకులు, పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపి షఫీ ,లింగం ,మంజుల, సుమలత తదితరులు పాల్గొన్నారు.

# నీట్ (యూజి) 2026 పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** జిల్లాలో నిర్వహించనున్న నీట్ (యూజీ) 2026 ప్రవేశ పరీక్షను ఏలాంటి పొరపాట్లకు తావు లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబందిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ మే 3 వ తేది (ఆదివారం) మద్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నిర్వహించన్ను నీట్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో మొత్తం 2,772 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఇందుకోసం 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అభ్యర్థులను ఉదయం 11.00 గంటల నుండి మద్యాహ్నం 1.30 వరకు మాత్రమే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. బయోమెట్రిక్ హాజరు ,రిజిస్ట్రేషన్ తనిఖీ వంటి ప్రక్రియల దృష్ట్యా అభ్యర్థులు ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు ఆడ్మిట్ కార్డుపైన తప్పని సరిగా ఒక పాస్‌పోర్టు సైజ్ పోటో అతికించుకోవాలని అదనంగా మరో పాస్ పోర్ట్ పోటోతో పాటు తాజా పోటో ఉన్న ఐడి ప్రూఫ్ ను వెంట తెచ్చుకోవాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ పోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలు, పర్సులు , వాచ్‌లు, బెల్ట్‌లో ఇయిర్‌రింగ్స్ బ్యాంగిల్స్ రింగ్ తదితర అభరనాలు వంటి వస్తువులు అనుమతించబడవని స్పష్టం చేశారు. అభ్యర్థులు నిబందనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు సంబందిత శాఖల అధికారులు ,సెంటర్ సూపరింటెడెంట్లు ,డిప్యూటీ సూపరింటెండెంట్లు అబ్జర్వర్లు డిఎంహెఛ్ ఓ మున్సిపల్ కమీషనర్, ఆర్డీఓ ,ఆర్టీసీ ,విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి

### తహసిల్దార్ కార్యాలయంలో వినతి

**ప్రజాపక్షం/నర్సాపూర్:**గోసల్మాన్ ఆహ్వాన, అభియాన్ లో భాగంగా గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ సోమవారం నర్సాపూర్ పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో బిజెపి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్ నిరంజన్ దాస్, నాయకులు సంఘసాని సురేష్, అరవింద్, రాములు నాయక్, గోరక్షణ కమిటీ నాయకులు వీరప్ప, ఆంజనేయులు తదితరులు ఉన్నారు.

### పాపన్నపేటలో

**ప్రజాపక్షం/పాపన్నపేట:**గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని సంతకాలు సేకరించి సోమవారం తహిసిల్దార్ సతీష్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గోసమ్మన్ అభియాన్ ఆవ్వాన అభియాన్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందన్నారు. ఇందులో భాగంగానే తహసిల్దార్ కు అందించిన వినతి పత్రం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్ లు కు పంపాలన్నారు. బిజెపి జిల్లా నాయకులు అధ్యక్షులు సంతోష్ చారి, నాయకులు లక్ష్మణ్, భూషణం, భాగేష్, మల్లేష్, శంకర్ గౌడ్, శేఖర్, నరసింహులు, నగేష్, ప్రదీప్, శ్రావణ్, రాజు, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం

**ప్రజాపక్షం/ సంగారెడ్డి** : ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన పిర్యాదారుల నుంచి పిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ పిర్యాదు దారుల సమస్యలను ఓపికగా విని సంబందిత అంశాలపై ఎస్.హెచ్.ఓలతో పోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి పిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాదితులకు సంబందిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ స్థానిక పోలీసు స్టేషన్‌లో సమస్యలు పరిష్కారం కాకపోతే ఏలాంటి భయాందోళనలకు లోను కాకుండా మధ్యవర్తుల అవసరం లేకుండా జిల్లా పోలీస్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన అధికారులు, ఉద్యోగ సంఘాలప్రతినిధులు

**ప్రజాపక్షం/ సంగారెడ్డి** :నూతన కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలసిన అధికారులు, ఉద్యోగ సంఘాలప్రతినిధులు సోమవారం నాడు కలిసారు సంగారెడ్డి జిల్లా నూతన కలెక్టర్‌గా బాద్యతలు స్వీకరించిన ప్రతిక్ జైన్ ను సోమవారం జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్, అడిషనల్ కలెక్టర్ పాండు వివిధ శాఖల జిల్లా అధికారులు ,రెవన్యూ అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టరేట్‌లోని కలెక్టర్ చాంబర్‌లో ఆయా అదికారులు కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ పూల మొక్కలు,నోటుబుక్స్ ,పెన్నులు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అదికారులు నిబద్ధతతో పనిచేయాలని సూచించారు

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ప్రణవ్

**ప్రజాపక్షం/ కమలాపూర్:**కమలాపూర్ మండలం ఉప్పల్, దేశరాజుపల్లి, పంగిడిపల్లి, మర్రిపెల్లిగూడెం, పలు గ్రామాలలోని లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ హుజురాబాద్ పట్టణంలోని సిటి సెంట్రల్ హాల్ లో అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ... సిఎం రిలీఫ్ ఫండ్ తో పేదవారికి ఎంతో మేలు జరుగుతుందనిఇ అన్నారు. ప్రజా సంక్షేమానికి రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, డైరెక్టర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:**సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం లాంటిదని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు.సోమవారం మండల కేంద్రానికి చెందిన మహ్మద్ యాస్మిన్‌మహ్మద్ బాబు జానీకి సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.15 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును భాధితుడికి అందజేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి అండగా ఉండి సహాయ సహకారాలు అందించిన జనగామ నియోజకవర్గ ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గీస భిక్షపతి,మాజీ జడ్పీటీసీ సిలువురు సిద్దప్ప,లెనిన్ నగర్ గ్రామ సర్పంచ్ దాసరి పర్శురాములు,మాజీ సర్పంచ్ పబ్బోజు విజేందర్,కరుణాకర్,మహేష్,కిషన్,మచ్చేందర్,నర్సింగరావు,స్వామి,తిరుతి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి పరామర్శ

**ప్రజాపక్షం/చిట్యాల :** ఇటీవలె అనారోగ్యంతో మృతి చెందిన మూల రాజమ్మ కుటుంబాన్ని సోమవారం స్థానిక సర్పంచ్ సిరిపెల్లి జంపయ్య,పంచాయితీ కార్యదర్శి మహేశ్ లు పరామర్శించారు. గ్రామానికి చెందిన మూల రాజమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలె మృతి చెందింది.కాగా మృతురాలు కోడలు 6వ వార్డు సభ్యురాలు మూల మంజుల తిరుపతి లను సర్పంచ్ జంపయ్య, పంచాయితీ కార్యదర్శి మహేశ్ లు పరామర్శించి,ప్రగాఢ సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు మార్క నగేష్, రేషన్ డీలర్ గులాం నసీరొద్దిన్,కారోబార్ నోముల కర్ణాకర్,సీనియర్ జర్నలిస్టు తడుక సుధాకర్, నాయకులు ఆకుల సుధాకర్, బండి రవి, తడుక కుమార్, మేదరి స్వామి, మూల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్ లో ఫిర్యాదు

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలంలోని నెల్లుట్ల గ్రామంలోని గల, బెల్ట్ షాపులను, వైన్ షాపులను తొలగించాలని ఆదర్శ గ్రామపంచాయతీగా నిలువాలని, గ్రీన్ వ్యవస్థాపకులు నల్ల రాహుల్, జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, గ్రీవెన్స్ లో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ, నెల్లుట్ల గ్రామంలో ప్రధాన రహదారిపై, వైన్ షాపులు ఏర్పాటు చేయడంతో, మద్యం దుకాణం కు వెళ్లే, మద్యం దారులకు, ఎన్నో ప్రమాదాలు జరిగే ప్రాణాలు కోల్పోతున్నారని వారు అన్నారు. మద్యం దుకాణం కు వెళ్లే వారు, రోడ్డుపైన వాహనాన్ని నింపడం వల్ల, అంతరాయం కలిగి ప్రమాదాలు జరుగుతున్నాయని , గ్రామంలో బెల్ట్ షాపులు ఉండడం వల్ల, యువకులు సమయపాలన లేకుండా, మద్యం సేవించి, యువత మత్తుకు బానిసై, జీవితాలను కోల్పోయే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, స్పందిస్తూ, గ్రామ పాలకవర్గం, గ్రామ సభల్లో తీర్మానం చేసి, మద్యం షాపు, బెల్ట్ షాపులను, తొలగించాలని వారు సూచించారు. గ్రీన్ నెల్లుట్ల ఆధ్వర్యంలో, యువత మహిళా సంఘాల ఆధ్వర్యంలో గ్రామం మొత్తం ఏకమై ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో, బోట్ల రవి, కొయ్యడ యాకూబ్, నల్ల సుధీర్, కర్ణాకర్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని రైతుల ధర్నా



**ప్రజాపక్షం/ కమలాపూర్:**గత వారం రోజుల నుంచి రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల వద్ద ఉంచినప్పటికి ధాన్యం కొనుగోలులో సంబంధించిన అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని, మండలంలోని గూడూరు ఐకెపి సెంటర్ వద్ద గల ప్రధాన రహదారి పై ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... పాత పద్ధతిలోనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రాక్టర్ తో ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు పంపించినప్పటికి నూకలు అవుతున్నాయని, వడ్లను కొనుగోలు చేయలేమని, మళ్ళీ రిటర్న్ పంపిస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పద్ధతిలోనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తే రోడ్డు పై బైఠాయించారు. గూడూరు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులోని మార్క్ ఫెడ్ మొక్కల కొనుగోలు కేంద్రంలో కొనుగోలు విధానములో అవలంభిస్తున్న జిపిఎస్, ట్రాక్ షీట్ వలన ఏర్పడిన సాంకేతిక లోపంతో జరుగుతున్న ఆలస్యానికి నిరసనగా రైతులు ధర్నా చేయగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ తక్షణమే స్పందించి ధర్నా వద్దకు వెళ్ళి రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోలులో జరిగే ఆలస్యానికి కారణాన్ని రైతులకు అర్థం చేయించి, జిల్లా అడిషనల్ కలెక్టర్ ఎన్. జిల్లా మార్క్ ఫెడ్ అధికారులతో కూడా రైతుల సమక్షంలో ఫోన్ మాట్లాడి సమస్య పరిష్కారానికి కోరనైనది. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఎస్ సిస్టం వలన కొంత అంతరాయం ఏర్పడుతుంది తప్ప, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగనివ్వదని రైతులకు భరోసా ఇవ్వనైనది.

# వానకాలం పంటలపై అవగాహన..

సేంద్రియ ఎరువులపై రైతులు ఆసక్తి చూపాలి..

వ్యవసాయ శాస్త్రవేత్తలు



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:**సేంద్రి ఎరువులపై రైతులు ఆసక్తి చూపాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు.సోమవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని పొన్నాల గ్రామంలో వ్యవసాయ పరిశోదన స్థానం తోర్నాల జిల్లా వ్యవసాయ శాఖ వారి సహకారంతో రైతుల ముంగిట్లో శాస్త్ర వేత్తలు అనే కార్రయమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా రానున్న వాన కాలం పంటల సాగుకై రైతులను సమయత్తం చేయడం కొసం మెరుగైన సాగు పద్దతులు రైతు విత్తనాలు కొన్నప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్త అధిపతి జి.సంతోష్,డి.శ్వేత,జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి,ఏడిఏ పద్మ,మండల వ్యవసాయ అధికారి బి.శ్రీనాథ్,ఏఈవో మీరా,పొన్నాల గ్రామ సర్పంచ్ వెంకటయ్య,నాంచార్పల్లి సర్పంచ్ నర్సింహరెడ్డి,ఉప సర్పంచ్ సంపత్,వ్యవసాయ కళాశాల విద్యార్థులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు దళారులను ఆశ్రయించవద్దు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** రైతులు దళారులను ఆశ్రయించకుండా కొనుగోలు కేంద్రాలలో పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవాలని పంచాయతీరాజ్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పాలంపేట పిఏసిఎస్ సొసైటీ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భగవాన్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని చెప్పారు ప్రతి రైతు ధైర్యంగా ఉండాలన్నారు గత ప్రభుత్వ పాలనలో రైతులు ఇబ్బందులు పడ్డారని ఆరోపించారు. ఇది ప్రజల ప్రభుత్వం అని పేర్కొన్నారు రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏ సిఎస్ సిఈఓ ఆకుల సుమన్, పాలంపేట గ్రామ సర్పంచ్ చల్లగొండ రాజు, ఉపసర్పంచ్ చింతం ప్రకాష్, మాజీ ఎంపీపీ రజిత సమ్మయ్య, పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ బండి రజనీకర్, రైతులు మోత్కూరు బిక్షపతి, రౌతు దేవేందర్, కన్న రాజేందర్, ఏలూరి శంకర్, కాశిరాజు సారయ్య, హమాలీలు పాల్గొన్నారు.

# సివిల్ సప్లయ్ అధికారిని సస్పెండ్ చేయాలి



**ప్రజాపక్షం/హనుమకొండ :** గత వానకాలం సీజన్ లో పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో రైతుల నుంచి తాలు, తేమ పేరుతో క్వింటాల్ కి 5 కిలోలు మిల్లర్లు, నిర్వాహకులు కుమ్మక్కై రైతులను నిలువు దోపిడీ చేసిన విషయాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారికి విన్నవించుకోగా ఎలాంటి విచారణ లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కొట్టెపాక రవి సోమవారం ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాలుగు నెలలు కావస్తున్న,మళ్లీ యాసంగి సీజన్ మొదలైనా గత సీజన్ లో జరిగిన అక్రమాలపై ఎలాంటి విచారణ జరపని డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆరుకాలం కష్టం చేసిన రైతును నిలువుగా దోచుకున్న నిర్వాహకులకు మిల్లర్లకు అండగా ఉంటూ విచారణను తప్పుదోవ పట్టిస్తున్న జిల్లా సివిల్ సప్లై అధికారి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై వెంటనే స్పందించి విచారణ జరిపించి ఈ దోపిడీలో భాగస్వామ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజావాణిలో అడిషనల్ కలెక్టర్ కి ఫిర్యాదు చేశారు. లేనిపక్షంలో రైతులను పోగుచేసి నిరవధిక ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి చూపాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**రైతులు సేంద్రియవ్య వసాయంపై ఆసక్తి చూపాలని వ్యవసాయ విశ్వ విద్యాయలం శాస్త్ర వెత్తలు పల్లవి అగ్రనామిస్ట్,నీలిమ ప్లాంట్ బ్రీడర్ తెలిపారు.సోమవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలోని రైతు వేదికలో వ్యవసాయ శాఖ అధికారి సంతోష్ ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్ర వెత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రైతులు వరి విత్తన రకాల ఎంపిక పంట సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు,అధిక రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకంపై ఆసక్తి చూపాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బైర మానస రాజేందర్,వార్డు సభ్యులు,రైతులు,ఏఈవోలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బస్ సేవలు ప్రారంభం..

**ప్రజాపక్షం/కొమురవెల్లి:**జనగామ నుండి చేర్యాల వయా కడవెర్గు,రాంసాగర్,కొమురవెల్లి కలుపుకోని సికింద్రాబాద్ వరకు నూతన బస్ సర్వీస్ సేవలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఈ సంధర్భంగా రాంసాగర్ గ్రామంలోని గ్రామ సర్పంచ్ అక్కినపల్లి రాజ్యలక్ష్మ మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హజరై బసు సర్వీస్‌ను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ నూతనంగా బస్ సర్వీన్‌ను ప్రారంభించడం వల్ల ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని అన్నారు.విద్యార్థులు,వ్యాపరస్తులు,ఉద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.గ్రామ ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏసి రెడ్డి మల్లారెడ్డి,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని బిఆర్ఎస్‌వి ఆందోళన

**ప్రజాపక్షం/ జనగామ :**ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా చేశారు. ధర్నా అనంతరం కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిఆర్‌విస్‌వి నాయకులు కందుకూరి ప్రభాకర్, తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రియాంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజులు చెల్లించలేక, పై చదువులకు వెళ్లలేక నానా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం ఫీజు రియాంబర్స్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. దీనితో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. తమ డిమాండ్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని కలెక్టర్ హామి ఇచ్చినట్లు బిఆర్‌విస్‌వి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సందీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## వానకొండయ్య గుట్ట తవ్వకాలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కడవెండి గ్రామంలోని వానకొండయ్య లక్ష్మి నరసింహస్వామి గుట్ట వద్ద జరుగుతున్న తవ్వకాల అనుమతులను పూర్తిగా రద్దు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రమేష్ మాట్లాడతూ వానకొండయ్య గుట్ట తవ్వకాల అనుమతులు రద్దు అయ్యే వరకు ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటి సభ్యులు సుమ, యాదరెడ్డి, నారాయణ, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలా సందర్బంగా అంకుర్పణ

**ప్రజాపక్షం/మంగపేట :**మండలంలో మల్లూరులో వెలసిన శ్రీ హేమచల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి చెంచు లక్ష్మి ఆదిలక్ష్మి అమ్మవార్ల కల్యాణనికి ఆలయ అర్చకులు సోమవారం మొదటి రోజు స్వామి వారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార్యక్రమం జరిపారు. ఈనెల 27నుంచి మే 6 జరుగు బ్రహ్మోత్సవాలా భాగంగా ఉదయం 9 గంటలకు విశ్వక్షేణ పూజ భగవత్ పుణ్యం వచనం రక్షా బంధం ఉత్సవామూర్తుల స్నాపనం సాయకాలం 6 గంటలకు అంకుర్పణ కార్యక్రమాలు జరిపారు వీటితోటి మల్లూరు హేమాచల శ్రీ నృసింహ స్వామి చెంచులక్ష్మి, ఆదిలక్ష్మి బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండల కేంద్రంతో పాటు మర్రిపల్లి గూడెం, కన్నూరు పలు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పార్టీ 26వ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ సిఎం కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా పనిచేసే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కోవడం జరిగిందని, అలాంటి పార్టీ కోసం ప్రజ లంతా ఏకతాటిపై ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

### ఖిలా వరంగల్‌లో

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, వరంగల్ తూర్పు మాజీ ఎంఎల్ఏ నన్నపనేని నరేందర్ పార్టీ జెండాను ఆవిష్కరించి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అంటే కేవలం ఒక రాజకీయ పార్టీ కాదని, తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక అని, మన ప్రియతమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ఒంటిచేత్తో ప్రారంభించిన మలిదశ ఉద్యమం కోట్లాది ప్రజల ఆశయాలను నెరవేర్చి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించింది. ఉద్యమ కాలం నుండి నేటి వరకు పార్టీ ప్రస్థానం అప్రతిహతంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి కెసిఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష, రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలోకి వచ్చి తెలంగాణను మరింత అభివృద్ధి దిశగా నడిపిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### నెక్కొండలో

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ శ్రేణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మాజీ సభ్యులు గటిక అజయ్ కుమార్, సీనియర్ నాయకులు న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి శివకుమార్, మాజీ ఎంపిపి జాటోత్ రమేష్ నాయక్, మాజీ జడ్పిటిసి సరోజ, మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ నబి, కర్పూరపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు. మండల నాయకులు కట్కూరి నరేందర్ రెడ్డి, వాగ్య నాయక్, వడ్డే సురేష్, మాదాసు రవి, దాసరి శ్రీనివాస్, కారింగుల సురేష్ గౌడ్, పొడిశెట్టి సత్యం, దేవనబోయిన వీరభద్రం, ఈదునూరి వెంకన్న, గద్దం సురేష్, చాగ్ల సుధీర్ రెడ్డి, మాతంగి రాజు, చంద్రమౌళి, కందిక శ్రీనివాస్, సూర్యరావు, దామోదర్, ఈదునూరి దిలీప్, కోటి రెడ్డి, ఓంకార్, సిరిపోతుల సురేష్, తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డిజిటల్ గృహ గణనలో తెలంగాణే ఆదర్శం కావాలి



**ప్రజాపక్షం / సంగెం :** రాబోయే భారత జనగణన 2027లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహాల వివరాల డిజిటలీకరణ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్స్ ప్రక్రియలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలవాలని అధికారులు ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన ప్రత్యేక ఆదేశాల మేరకు, స్థానిక మండల రెవెన్యూ కార్యాలయంలో సోమవారం స్వీయగణన సెల్ఫ్ ఎన్యుమరేషన్ పై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**ప్రతి ఒక్కరికీ స్వయంగా వివరణ..**

వివిధ పనుల నిమిత్తం మండల కార్యాలయానికి వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి ఎమ్మార్వో రాజ్ కుమార్ స్వయంగా ఈ స్వీయగణన ఆవశ్యకతను, దాని వల్ల కలిగే ప్రయోజనాలను పూసగుచ్చినట్లు వివరించారు. ప్రజలందరూ తమ స్మార్ట్ ఫోన్ల ద్వారా ఏ విధంగా సెల్ఫ్ ఎన్యుమరేషన్ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలో ప్రాక్టికల్ గా చేసి చూపించారు. అక్కడికక్కడే పలువురికి రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, విజయవంతంగా జనరేట్ అయిన (స్వీయగణన ఐడీ) ని భవిష్యత్తులో ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు వారితో ఎలా షేర్ చేయాలో అవగాహన కల్పించారు.

**సాంకేతిక సహకారం అందించిన సిబ్బంది**

డిజిటల్ జనగణన ప్రక్రియలో ఎటువంటి సాంకేతిక లోపాలు తలెత్తకుండా సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాజ్ కుమార్ తో పాటు, టెక్నికల్ అసిస్టెంట్ రాజు, నరేంద్ర తదితరులు ప్రజలకు సాంకేతిక సహకారం అందించారు. ఆన్‌లైన్ నమోదులో ఎదురయ్యే సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేశారు.

**డిజిటల్ నమోదులో మనమే ముందుండాలి**

ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.. ఇండ్ల వివరాలను డిజిటల్ విధానంలో పక్కాగా నమోదు చేయడంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలవాలి. ఈ ఆన్‌లైన్ ప్రక్రియ భవిష్యత్తులో పారదర్శకమైన పాలనకు, సంక్షేమ పథకాల అమలుకు ఎంతో దోహదపడుతుంది. కావున ప్రతి పౌరుడూ బాధ్యతగా తమ ఇళ్ల వివరాలన్నీ సెల్ఫ్ ఎన్యుమరేషన్ ద్వారా నమోదు చేసుకోవాలి, అని ఆయన ప్రజలను మోటివేట్ చేస్తూ పిలుపునిచ్చారు.

# జనగామ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో విజిలెన్స్ దాడులు



**ప్రజాపక్షం /జనగామ :** జనగామ సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సోమవారం విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు దాడులు చేశారు. రాకేష్‌రెడ్డి, గౌతమ్, తహశీల్దార్ లక్ష్మ న్‌లు మూకుమ్మడిగా దాడులు గత రిజిస్టార్ చేసిన పలు రిజిస్ట్రేషన్లకు సంబంధించిన పత్రాలను తీసుకెళ్లారు. గత రెండు రోజుల క్రితం వరకు జనగామలో పనచేసిన సబ్ రిజిస్టార్ కరుణారెడ్డి ప్రభుత్వ భూములతో పాటు చనిపోయిన వారి పేర ఉన్న భూమి కూడా రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపనలు ఉన్నాయి. ఈ ఆరోపన నేపధ్యంలో విజలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సోమవారం 11 గంటలకు నుండి రెండు గంటల వరకు సుమారు మూడు గంటలో సోదాలు చేశారు. పలు డ్యాక్యుమెంట్లను పరిశీలించారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ తనిఖీ చేశారు. నాన్ లే అవుట్ ప్లాట్లను సైతం కరుణారెడ్డి రిజిస్ట్రేషన్ చేసినట్లు ఆరోపనలు ఉన్నాయి. పలు కీలకమైన పత్రాలు పరిశీలించిన అధికారులు మీడియాతో సైతం ఏమి మాట్లాడలేదు. కరుణారెడ్డి ఇంఛార్జి సబ్ రిజిస్టార్‌గా కేవలం పది రోజుల్లోనే వందల డాక్యుమెంట్లు చేసి లక్షల రూపాయల అవినీతికి పాల్పడ్డారన్న విమర్శలు ఉన్నాయి. ఈ నేపధ్యంలో విజిలెన్స్ ఎన్మోర్మెంట్ అధికారులు దాడులు చేయడంతో ఏం జరుగుతుందని చూడాలి.

# రాజకీయ లబ్ధికోసం అసత్యపు ఆరోపణలు సరికాదు

**ప్రజాపక్షం/మహదేవపూర్:** రాజకీయ లబ్ధి కోసం పంచాయితీ పాలక వర్గంపై అసత్యపు ఆరోపణలు చేయడం సరికాదని ఉప సర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్,వార్డు సభ్యులు చీర్లవంచ శేఖర్,గడ్డం స్వామి,సమ్మయ్య,నయ్యూమొద్దీన్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలకు సంబంధించి గ్రామ పంచాయితీలో తీర్మాణం చేసాకే డిమాలిష్ చేసామని పూర్తి సమాచారం తెలుసుకోకుండా అవగాహన లోపంతోమాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.రాజీయ లబ్ధికోసం అసత్యపు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.అక్రమాలు జరిగాయని రుజువైతే చట్టం చట్టానికి ఎవరూ అతీతులు కాదని తెలిపారు.మచ్చలేని మా నాయకునిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ప్రజల్లో ఆదరణ కోల్పోతారనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.గత ప్రభుత్వంలో ఇసుక పేరుతో మంథని నియోజకవర్గంలోని సంపదను మీరు దోచుకోలేదా అని ప్రశ్నించారు.ఇప్పటికైనా నిరాధరపు ఆరోపణలు మానుకోవాలని హితవు పలికారు.

# గ్రామాభివృద్ధికి నిరంతర కృషి

**ప్రజాపక్షం/మహదేవపూర్:** గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ హసీనాబానో అక్బర్ ఖాన్ అన్నారు.సోమవారం మండకేంద్రంలో తిరుగుతూ గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మె మాట్లాడుతూ గ్రామంలోని సమస్యలు ఎప్పటికప్పుడు పరిశ్కరించే దిశగా కృషి చేస్తున్నామని అన్నారు.త్రాగునీరు,రోడ్ల పరిశుభ్రత,డ్రైనేజీల శుభ్రతతో పాటు వివిధ సమస్యలు తెలుసుకుంటూ పరిశ్కరిస్తునామని అన్నారు.ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ వారి సమస్యలు తెలుసుకుని రాష్ట ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీజ,వార్డు సభ్యులు స మ్మయ్య,మహ్మద్ బిన్ అలి,చంద్రశేఖర్,రాజమౌళి పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కళ్ల జత సేకరణ

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఆధ్వర్యంలో సోమవారం దోసపాటి లక్ష్మి (76) మృతి చెందగా వారి కుటుంబ సభ్యులు భర్త దోసపాటి భాస్కర్, కుమారుడు చంద్రశేఖర్ అంగీకారంతో కళ్లజతను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్‌కు పంపించడం జరిగింది. ఈ సందర్భంగాజిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటి వరకు 412 కళ్ల జతలను సేకరించి దాదాపు 824 మందికి చూపు వచ్చే విధంగా చేయడం జరిగిందన్నారు. మనం లేకున్నా మన కళ్లు అన్నింటినీ చూడగలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి బెజుగం బిక్షపతి, నాయకులు శ్రీను, ఆంజనేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పల్లె గడ్డ నరసింహులు ఆధ్వర్యంలో అల్లాదుర్గం బస్టాండ్ సమీపంలోని గాంధీ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు నర్సింలు మాట్లాడుతూ, బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ అభివృద్ధికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పార్టీ కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజాసేవలో ముందుండి పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని పార్టీ పట్ల తమ అంకితభావాన్ని చాటుకున్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం నాయకులు శుభాకాంక్షలు తెలుపుకుని, పార్టీ బలోపేతానికి కట్టుబడి పని చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు రవి, మచ్చేందర్, మాజీ ఎంపిటిసి దశరథ్, మాజీ సర్పంచ్లు బేతయ్య, లక్ష్మయ్య, బిఆర్ఎస్ సీనియర్ మోహన్ రాథోడ్, పవన్ కుమార్, నారాయణ రెడ్డి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

### రాంచంద్రపురంలో

**పజాపక్షం/ రాంచంద్రపురం :** బీఆర్ఎస్ పార్టీ 26వ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని పటాన్‌చెరు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజక వర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జీ ఆదర్శ్‌రెడ్డి భారతి నగర్ డివిజన్‌లోని ఎల్ఐసి బస్ స్టాప్ రామచంద్రాపురం బాలవిహార్ పార్క్ పటాన్‌చెరులోన అంబేద్కర్ విగ్రహం వద్ద పార్టీ జెండా ఆవిష్కరన గావించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధనలో చారిత్రాత్మక పాత్ర పోషించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి దిశగా ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని పొందిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణ, పటాన్‌చెరు మాజీ కార్పోరేటర్, మెట్టు కుమార్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మధుసూదన్‌రెడ్డి, కుమార్ గౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొంట అంజయ్య, పటాన్ చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ , యూత్‌నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కౌడిపల్లిలో

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** రాబోయేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో తెలంగాణ ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ అన్నారు. సోమవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రం కౌడిపల్లిలో జాతీయ రహదారి పక్కన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు మంగళపర్తి సందీప్ కుమార్, నాయకులు, కార్యకర్తలతో కలిసి జెండా వందనం నిర్వహించారు. అలాగే మండలంలోని గ్రామాలు, తండాల్లో గ్రామ పార్టీ అధ్యక్షులు, సర్పంచుల ఆధ్వర్యంలో గులాబీ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా సార రామ గౌడ్ మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని ఆరోపించారు. త్వరలోనే తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి తెలంగాణ అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోల నవీన్ కుమార్, సిడిసి మాజీ చైర్మన్ చిలుముల దుర్గారెడ్డి, మంగళపర్తి సందీప్ కుమార్, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంగప్ప అలాగే నాక్సన్పల్లిలో జిల్లా బిఆర్ఎస్ నాయకులు అల్మాయిపేట ఎల్లం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాక్సన్‌పల్లి ఉప సర్పంచ్ నర్సింలు వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






**ప్రజాపక్షం/వెల్దుర్తి:**ప్రజల పక్షమే బీఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా వెల్దుర్తి లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, 26 సంవత్సరములోకి అడుగుపెడుతున్న బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి స్వరాష్ట్ర సాధన కోసం ప్రజల సంక్షేమం మరియు రాష్ట్ర అభివృద్ధి లక్ష్యాల సాధనకే అంకితభావంతో పనిచేస్తోందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన అనంతరం ప్రజల ఆశయాలకు అనుగుణంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించిందని ఆయన పేర్కొన్నారు. గత 26 సంవత్సరాలుగా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతోనే ఉంటూ, అధికారంలో ఉన్నా లేకపోయినా ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. రైతులు, మహిళలు, యువత, కార్మికుల సంక్షేమానికి పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కోదండ కృష్ణ గౌడ్, ప్రముఖ వ్యాపారవేత్త రమేష్ గుప్తా, శ్రీనివాస్ రెడ్డి, రమేష్, చందర్, అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, కొత్త బాలేష్, శేఖర్, మైను తదితరులు పాల్గొన్నారు.

**హుస్నాబాద్:** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన పార్టీ భారతరాష్ట్ర సమితి పార్టీఅని గులాభి జెండ పేదప్రజల ఆండగా ఉంటుందని హుస్నాబాద్ పట్టణ ఆధ్యక్షుడు ఆన్వర్‌పాషా అన్నారు. సోమవారం బిఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 20వార్డులో ,పార్టీ కార్యాలయంలో గులాభి జెండాను ఆవిస్కకరించారు .నేడు ఆధికారం కోసం ఆచరణకు సాధ్యం కాని హమీలు ఇచ్చి ఆధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు వ్యతిరేఖంగా పని చేస్తు ఆనతి కాలంలోనే ప్రజలకు కష్టలను చూపెడుతున్న కాంగ్రెస్‌ను ప్రజలు తరికొట్టె రోజులు దగ్గరలోనే ఉందని ఆన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సుద్దాల చెంద్రయ్య , ఐలేని మల్లికార్జున్‌రెడ్డి, కౌన్సిలర్లు, వాల సుప్రజానవీన్, గాదెపాక రవిందర్, గడిపె సతీష్, బొల్లి శ్రీనివాస్,తో పాటు మాజీ మార్కెట్ కమీటి చైర్మెన్, రజిని తిరుపతిరెడ్డి, నాయకులు వంగవెంకట్రాం రెడ్డి, లతో పాటు బొజ్జ హరీశ్, చిత్తారి శ్రీనివాస్, బొజు రవిందర్, మల్లెశం, వెంకన్న, రవిందర్, ఎం పి రెడ్డి, బండి సుష్మ, ఆశ్విని తదితరులు పాల్గోన్నారు.

**నర్సాపూర్:**బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని నర్సాపూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు చెందిన బిఆర్ఎస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు బిఆర్ఎస్ జెండాలను ఎగురవేశారు. నర్సాపూర్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, బిఆర్ఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్ర గౌడ్ ,మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నహీముద్దీన్, కౌన్సిలర్ కండెల రాజు, నాయకులు పంబల బిక్షపతి, ఆనంద్ కుమార్, బాల్ రెడ్డి, ఆంజనేయులు, రింగుల ప్రసాద్, షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

**గజ్వేల్:**ఢిల్లీలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించినట్లు రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ లో పార్టీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. అలుపెరుగని పోరాటం చేసిన కేసీఆర్ ప్రాణాలు ఫణంగా పెట్టి రాష్ట్రాన్ని సాధించిన ఘన కీర్తి సాధించినట్లు చెప్పారు. ఎన్నో త్యాగాలు, బలిదానాలు, అమర వీరుల పునాదుల మీద తెలంగాణ రాష్ట్రం సాధించగా, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి కబంధ హస్తాల్లో రాష్ట్రం విధ్వంసం అవుతున్నట్లు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అబద్ధాల పాలనలో ప్రజల జీవితాలు చిన్నాభిన్నమవుతూ నలిగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ నేతృత్వంలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి సాంచిందని గుర్తు చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రం దివాలా తీసిందని, పాలనలో అరాచకం తాండవం చేస్తుందని, సంక్షేమం మాటే లేదని, అభివృద్ధి నిలిచిందని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాభాయి నర్సింగరావు, మాజీ చైర్మన్ రాజమౌళి గుప్త, మాజీ వైస్ చైర్మన్ జాకీయొద్దిన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ పార్టీ అధ్యక్షులు నవాజ్ మీరా, నేతలు ఉడేం కృష్ణారెడ్డి, రవీందర్ రావు, సంతోష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

**వేలేరు :** వేలేరు మండలంలోని పలుగ్రామాలలో బిఆర్ఎసె పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలోని అండేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ మండలకన్వీనర్ కొయ్యడ మహెందర్ ఆద్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేయడం జరిగింది కార్యక్రమంలో జోడుముంతల కి రణ్,మరిజె నర్సింగారావు,కాయిత మాధవరెడ్డి,మారబోయిన రా జు ,సంపత్,విజేందర్‌రెడ్డి,ఆదరి చినవెంకన్న,ఫరూక్,కిరణ్‌పాల్ తదితరులు పా ల్గొన్నారు.

**ఎల్కతుర్తి :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ మాట్లాడుతూ, తెలంగాణ పైన జరుగుతున్న వివక్ష, రైతుల కళ్ళల్లో అర్ధనారాలు వెనకబడిపోతున్న తెలంగాణను చూసి చలించిన కేసీఆర్ తెలంగాణ వస్తేనే ప్రజల కళ్ళలో వెలుగు వస్తుందని బతుకులు బాగుపడతాయని నీళ్లు, నిధులు, నియామకాలు సాధించుకోవాలంటే దానికి ఏకైక మార్గం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాల్సిందే. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ ,మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, మాజీ మండల అధ్యక్షులు యేల్తూరి స్వామి, పోరెడ్డి రవీందర్ రెడ్డి, తక్కలపల్లి స్వామి రావు, ఐలయ్య, కోరే రాజ్ కుమార్, ప్రహల్లాద రావు, రాజు, రాజారాం, హింగే భాస్కర్, ఎంకే యాదవ్, సల్పాల కుమారస్వామి, జేమ్స్, యూత్ మండల ఉపాధ్యక్షులు ఈర కమలా టకర్, యూత్ నాయకులు సంతోష్, బొంకూరి కార్తీక్, మహిళా నాయకులు భాగ్య, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

**నడికూడ:** నడికూడ మండల కేంద్రంలో మండల పార్టీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసిన నడికూడ మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి. పలు గ్రామాలలో బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమ ంలో నడికూడ మండల సమన్వయ కమిటీ నాయకులు,గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**నర్సంపేట :** భారతీయ రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నర్సంపేట పట్టణంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులుపెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ 26 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట పట్టణ అమరవీల స్తూపం వద్ద గులాబీ జెండా ఆవిష్కరించిన బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి వేణుముద్దల శ్రీధర్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా అన్ని గ్రామాల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ బాధ్యులు, బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు, మహిళ విభాగం అధ్యక్షురాలు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, యువజన విభాగం బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

**భూపాలపల్లి:** సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ అన్ని రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపిందని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి అన్నారు. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి ఘనంగా 26 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పార్టీ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటర మణారెడ్డి పాల్గొని మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రా నికి కెసిఆర్ శ్రీరామ రక్ష అని అన్నారు. కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించి తెలంగా ణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కోసం 14.సంవత్సరాలు ఉద్యమం నడి పించి తెలంగాణ ప్రాంతంలోనో సబ్బండ వార్గాలని ఏకం చేసి కెసిఆర్ సచ్చుడోతెలంగాణ వచ్చుడో అనే సంకల్పంతో ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆనాటి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప పోరాటయోధుడు కెసిఆర్ అని కొనియాడారు. సాధించి న తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి గా సీమాంధ్ర పాలకుల చేతిలో పూర్తిగా వివక్ష కు గురైనా తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ పాలనలో విద్యా, వైద్యా, వ్యవసాయ విద్యుత్ , రంగాలలో అనేక పురోగతి సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని వరి సాగు,పర్ క్యాపిటల్ ఇన్కమ్, ఐటి రంగాలలో లొ అగ్రగామిగా నిలబెట్టారాని అన్నారు.అమలు కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలే మళ్లీ బుద్ధి చెబుతారని అన్నారు.ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కటకం జనార్ధన్, మున్సిపల్ మాజీ చైర్మన్ సెగ్గం వెంకటరాణి సిద్దు, మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**సంగారెడ్డి :**తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి . పార్టీ శ్రేణులు ,నాయకుల సమక్షంలో ఉత్సాభరిత వాతావరణంలో కార్యక్రమం జరిగింది. ఈ వేడుకలకు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరై నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి ,బీఆర్ఎస్ పార్టీ అదినేత కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ ఆవిర్భావం నుంచి సాదించిన విజయాలను స్మరించుకున్నారు. తెలంగాణ అభివృద్ధిలో బీఆరస్ పాత్రను వివరిస్తూ దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిదులు ,కార్యకర్తలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. పార్టీ జండాలు ,నినాదాలతో తెలంగాణ భవన్ సందడిగా మారింది.

**కొండాపూర్ :** బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ఆదేశాల మేరకు కొండాపూర్ మండలంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండాపూర్ మండల బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు విఠల్ పార్టీ జెండాను ఎగురవేశారు. పార్టీ స్థాపన నుంచి ప్రజా సంక్షేమం కోసం బీఆర్ఎస్ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ రాష్ట్ర ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అందించమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు విఠల్, కార్యదర్శి గోవర్ధన్ ,సర్పంచ్ అమరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ రుక్మోదిన్ ,బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాగేష్, ముదిరాజ్ నాగయ్య, సత్యానందం శ్యామ్ రావు, అరవింద్ రెడ్డి, ప్రకాష్ ,వెంకటేశం, రాము, మధుసూదన్ ప్రేమానందం ,ఇస్మాయిల్ ,సపీజ్ ,పిరోజ్, అజీమ్ రపి ,ప్రభు గౌడ్, ముజామిల్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.




